విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189


# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:148 | volume: 1, Issue:148 | శుక్రవారం 26 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## క్రిస్మస్ ఉదయ ప్రార్థనల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ



- **ప్రేమ, శాంతి, కరుణ సందేశం ప్రతిబింబించిందని వ్యాఖ్య...**
- **సమాజంలో సౌహార్దం, సద్భావన పెరగాలని ఆకాంక్ష...**
- **క్రిస్మస్ ఆత్మస్ఫూర్తి అందరికీ ప్రేరణ కావాలని పిలుపు...**

**న్యూఢిల్లీ,** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని రిడెంప్షన్ కేథడ్రల్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ ఉదయ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ ప్రార్థన కార్యక్రమం ప్రేమ, శాంతి, కరుణ వంటి శాశ్వత విలువల సందేశాన్ని ప్రతిబింబించిందని ప్రధాని పేర్కొన్నారు.నిఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ మానవత్వం, పరస్పర గౌరవం, సహనం వంటి విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని అన్నారు. ఏసు ప్రభువు బోధనలు ప్రజలను ఐక్యత మార్గంలో నడిపించే మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు.నిక్రిస్మస్ ఆత్మస్ఫూర్తి దేశ సమాజంలో సౌహార్దం, సద్భావన, పరస్పర ప్రేమను మరింత బలోపేతం చేయాలని ప్రధాని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ మంచి మనసుతో, శాంతియుతంగా జీవించాలని పిలుపునిచ్చారు.నిక్రిస్మస్ సందర్భంగా దేశవ్యాప్తంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించగా, ప్రధాని మోదీ పాల్గొన్న ఈ కార్యక్రమం శాంతియుత వాతావరణంలో జరిగింది. ఆయన సందేశం దేశ ప్రజల్లో విస్తృత స్పందనను పొందింది.

## క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు



- క్రిస్మస్ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని పిలుపు...
- ఏసు ప్రభువు బోధనలు ప్రజా ప్రభుత్వానికి ప్రేరణ...
- అన్ని మతాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబాటు...

**హైదరాబాద్, డిసెంబర్ 25** నిక్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రిస్టియన్ సోదర, సోదరీమణులందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.నిఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఏసు ప్రభువు బోధనలు మానవత్వం, త్యాగం, ప్రేమ అనే విలువలను ప్రపంచానికి చాటాయని పేర్కొన్నారు. ఆ బోధనల స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మత ప్రాతిపదికన ఎలాంటి వివక్ష లేకుండా, ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగను ఉత్సాహంగా జరుపుకుంటూ పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో
### తొలి వాణిజ్య విమాన సేవలు ప్రారంభం



**నవీ ముంబై,** నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం (ఎన్ఎంఐఏ) డిసెంబర్ 25, 2025న తన ఎయిర్‌సైడ్ వాణిజ్య కార్యకలాపాలను అధికారికంగా ప్రారంభించింది. తొలి వాణిజ్య విమానం రాకతో ఈ విమానాశ్రయం చరిత్రలో కీలక ఘట్టం నమోదైంది. తొలి విమానం ల్యాండింగ్ సందర్భంగా సంప్రదాయ వాటర్ కేనన్ సెల్యూట్‌తో ఘన స్వాగతం పలికారు.నిబెంగళూరు నుంచి వచ్చిన ఇండిగో విమానం 6ఈ460 ఉదయం 8 గంటలకు నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ చారిత్రాత్మక సందర్భంగా నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం దేశ విమానయాన రంగంలో కీలక పాత్ర పోషించనుందని భావిస్తున్నారు. ఇండిగో నిర్వహించిన ఈ తొలి విమాన సేవలు ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన విమాన ప్రయాణ అవకాశాలను అందించనున్నాయి. బెంగళూరు హైదరాబాద్ మార్గంలో జరిగిన ఈ తొలి ఆపరేషన్లు నవీ ముంబై విమానాశ్రయానికి ప్రతిష్ఠాత్మక ఆరంభంగా నిలిచాయి.

## అనాథ విద్యార్థుల భోజనానికీ నోచని ప్రభుత్వం



**సిద్దిపేట,** హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అనాథ విద్యార్థులకు సమయానికి భోజనం కూడా అందించలేని దయనీయ పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్దిపేటలో అనాథ విద్యార్థులను కలిసిన హరీశ్ రావు, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.ని గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం కమీషన్లకే ప్రాధాన్యం ఇస్తోందని, కమీషన్ లేని పనులను కావాలని ఆలస్యం చేస్తున్నట్లు ఆరోపించారు. విద్యార్థులు కమీషన్లు ఇవ్వలేరు కాబట్టే వారి బిల్లులు చెల్లించడం లేదేమోనని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. విద్యార్థుల బిల్లుల విషయంలో గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పారని, కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని మండిపడ్డారు. మాటలు మాత్రం ఆకాశాన్ని తాకుతాయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. సీఎం ఒకేసారి ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రిగా ఉన్నా సమస్యలు పరిష్కారం కాకపోవడం పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు.నిప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం పెరుగుతోందని హరీశ్ రావు హెచ్చరించారు. కేసీఆర్ ప్రెస్‌మీట్ తర్వాత కాంగ్రెస్ నేతల్లో భయం మొదలైందని, అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. విద్యార్థుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే ఉద్యమాలు తప్పవని స్పష్టం చేశారు. విద్య, సంక్షేమ రంగాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## విహారయాత్ర ఆనందం
# క్షణాల్లో విషాదం



**-శంషాబాద్ వద్ద స్కూల్ బస్సు బోల్తానిపలువురు విద్యార్థులకు గాయాలు...**

**శంషాబాద్, డిసెంబర్ 25 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):**విహారయాత్రకు వెళ్లిన విద్యార్థుల ఆనందం ఒక్కసారిగా విషాదంగా మారింది. ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా ప్రయాణిస్తున్న స్కూల్ బస్సు ప్రమాదానికి గురవడంతో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఓ స్కూల్‌కు చెందిన సుమారు 60 మంది విద్యార్థులు జలవిహార్కు విహారయాత్రకు బయలుదేరారు. ప్రయాణంలో భాగంగా శంషాబాద్ వద్దకు చేరుకున్న సమయంలో బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదం జరిగిన క్షణాల్లోనే బస్సులో ఉన్న విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో చిక్కుకున్న విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసి, గాయపడిన వారిని చికిత్స కోసం సమీప ఆస్పత్రులకు తరలించారు. ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలైనట్లు అధికారులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు ఆస్పత్రులకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బస్సు బోల్తా పడటంతో శంషాబాద్ పరిసరాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా, పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు చర్యలు చేపట్టారు.

## గ్వాలియర్‌లో మధ్యప్రదేశ్ గ్రోత్ సమిట్‌లో పాల్గొన్న
### కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**గ్వాలియర్, డిసెంబర్ 25 :** గ్వాలియర్‌లో నిర్వహించిన 'మధ్యప్రదేశ్ గ్రోత్ సమిట్'లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలకు శంకుస్థాపన చేయగా, వాటి ద్వారా రాష్ట్రంలో సుమారు 2 లక్షల ఉద్యోగాలు సృష్టించబడనున్నాయని తెలిపారు. ఈ సమిట్ మధ్యప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నూతన భారత్ తయారీ రంగం, స్టార్టప్‌లు, సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థతో పాటు ఆహార ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో ఆత్మనిర్భరత దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అమిత్ షా అన్నారు. ఈ రంగాల్లో జరుగుతున్న పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదిగా మారుతున్నాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నాయకత్వంలో మధ్యప్రదేశ్ ప్రజాసేవకు, పారిశ్రామిక అభివృద్ధికి మధ్య సమతుల్యాన్ని సాధిస్తూ ముందుకు సాగుతోందని అమిత్ షా ప్రశంసించారు. ప్రాంతీయ పారిశ్రామిక సమిట్ల ద్వారా సమవికాసాన్ని అమలు చేయడంలో రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా గ్వాలియర్ వ్యాపార మేళాను కేంద్ర హోంమంత్రి ప్రారంభించారు. అదేవిధంగా ఈ ప్రాంతానికి సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను లోకార్పణ చేయడంతో పాటు, మరికొన్ని ప్రాజెక్టులకు భూమిపూజ నిర్వహించారు.

## బుడగ జంగాల కాలనీలో బోర్ సమస్యకు శాశ్వత పరిష్కారం – కొత్త సర్పంచ్ చిగురు నరేష్ చొరవ



**మన వార్త ప్రతినిధి,ముస్తాబాద్:–** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలో ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ కొత్త సర్పంచ్ ప్రజాభిమానం పొందుతున్నారు.నిబుడగ జంగాల కాలనీలో గత కొంతకాలంగా మధ్యాహ్నం వేళల్లో బోర్ ద్వారా నీరు రాకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నినిఈ విషయాన్ని గమనించిన కొత్త సర్పంచ్ వెంటనే చర్యలు తీసుకుని, ఎల్పర్‌ను పిలిపించి బోర్ సమస్యను పరిశీలింపజేసి తక్షణమే పరిష్కారం చేశారు.నిసర్పంచ్ చొరవతో ప్రస్తుతం కాలనీలో సక్రమంగా నీటి సరఫరా జరుగుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నినిఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ,ని"సమస్య తెలిసిన వెంటనే స్పందించి పరిష్కరించిన సర్పంచ్‌కు మా కృతజ్ఞతలు. ఇలాగే ప్రజల సమస్యలపై చొరవ చూపాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.నినిగ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కొత్త సర్పంచ్ ముందుకు సాగుతున్నారని గ్రామస్తులు ప్రశంసించారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**చిన్నశంకరంపేట డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట నిమండల కేంద్రంతోపాటు జంగరాయి, అంబాజీపేట, కొరివి పల్లి తదితర గ్రామాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డి, కంజర్ల చంద్ర శేఖర్ హాజరై క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా ముందుగా కేకును కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచులు మాట్లాడుతూ జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత భావాలను ఇలాంటి వేడుకలు విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మధ్య స్నేహభావాన్ని మరింత బలపరుస్తాయన్నారు. వివిధ గ్రామాల చర్చిల పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, బైబిల్ బోధన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కంజర్ల చంద్రశేఖర్, ఆవుల గోపాల్ రెడ్డి, సబితా రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విస్డం పాఠశాల విద్యార్థుల ప్రతిభ...




**వేములవాడ డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి)**రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు కరీంనగర్ లో ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే 72వ కబడ్డీ పోటీలకు వేములవాడకు చెందినటువంటి విస్డం స్కూల్ విద్యార్థినిలు కే.శ్రీనిధి, ఆర్.రిషిక ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ చెన్నమనేని చందు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పట్టణంలోని పలువురు ప్రముఖులు ఆ విద్యార్థిని లను అభినందించారు, భవిష్యత్తులో క్రీడల్లో విద్యార్థులు మరింతగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి ఈ టి చంద్రశేఖర్, డైరెక్టర్లు ఏ.రాకేష్,జి.అనిల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# అనంతారంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**–చర్చిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్,మాజీ సర్పంచ్...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో



చర్చిలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా గ్రామ నూతన సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం,మాజీ సర్పంచ్,మండల ఫోరం అధ్యక్షులు చల్ల నారాయణ,వార్డు సభ్యుడు బట్టి క్రాంతి హాజరై చర్చి పాస్టర్లు ఎర్రవెల్లి ఇసాక్ తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యేసు క్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ ప్రేమ,శాంతి,సోదరభావం సమాజంలో పెంపొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని క్రైస్తవ సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

## ఆర్పిఐ (ఎ) పార్టీ జాతీయ అధ్యక్షులు రాందాస్ అతవాలే 66వ జన్మదిన వేడుకలు



**మందమర్రి, డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):**ఆర్పిఐ (ఎ) పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రాందాస్ అతవాలే 66వ జన్మదిన వేడుకలను పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గురువారం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రహేమత్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పార్టీని ప్రజల ముందుకు తీసుక వెళ్లి ప్రజా సమస్యలపై నిరంతరం శక్తి వంచనమేరా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు సరిగా అమలు కావడం లేదని, తక్షణమే ప్రభుత్వం 500 సిలిండర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా క్రిస్టియన్ సోదరా సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ (ఏ) జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి యాకూబ్, సీనియర్ నాయకులు పులిపాక శ్రీనివాస్, మామిడిపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ పెనుయేలు మినిస్ట్రీస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**మందమర్రి, డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):**పట్టణంలోని విద్యానగర్ జీసస్ పెనుయేలు మినిస్ట్రీస్ లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సాదు యేసుపాదం, వై విజయ్ కుమార్ లు మాట్లాడుతూ, ప్రపంచ మానవళికి శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు శత్రువుని ప్రేమించాలని, ఏ పరిష్కారమైన శాంతితోనే పరిష్కారం కనబడుతుందని తెలిపారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘస్తులకు నూతన వస్త్రాలను పంపిణి చేశారు.

## బందనకల్ గ్రామాభివృద్ధిలో కొత్త సర్పంచ్ చిగురు నరేష్ చొరవ చెరువు మత్తడిలో వారసంత ఏర్పాటుకు చర్యలు



**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్:–**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ చొరవతో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. గ్రామంలోని చెరువు మత్తడిలో వారసంత (మార్కెట్ డే) నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు.నినివారసంత రోజున కూరగాయలు, నిత్యావసర వస్తువులు, చిన్న వ్యాపారాలకు సంబంధించిన షాపులు ఏర్పాటు చేసుకునే విధంగా స్థలాన్ని సరిచేసే పనులను సర్పంచ్ ఆదేశాల మేరకు చేపట్టారు. దీంతో గ్రామస్తులకు ఒకేచోట అన్ని అవసరాలు లభించే అవకాశం కలగనుంది.నినిఈ చర్య వల్ల గ్రామ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించడంతో పాటు, చిన్న వ్యాపారులు, రైతులు, మహిళా వ్యాపారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కొత్త సర్పంచ్ పనిచేస్తున్నారని గ్రామ పెద్దలు ప్రశంసించారు.

# ఏసుక్రీస్తు జీవిత పరిస్థితులను మార్చే దేవుడు...




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (వన వార్త న్యూస్)** నిరుపేదలకు సువార్తి కుడుగా పనిచేస్తూ లక్షలాదిమంది దైవాధీనులు పి. సతీష్ కుమార్ ను దేవుడిగా ఆరాధిస్తారు. క్రైస్తవేతర కుటుంబంలో జన్మించాడు. ఒకరోజు సతీష్ ఒక వీధి సువార్తికుడు యేసుక్రీస్తు జీవితాలను మార్చగలడని బోధించడం విన్నాడు. ఆ సందేశంతో ఆకర్షితుడైన సతీష్ 18 సంవత్సరాల వయస్సులో బోధించడం ప్రారంభించాడు. అతను 21 సంవత్సరాల వయస్సులో కల్వరి యూత్ మిషన్ను స్థాపించాడు. సతీష్ 1998లో లండన్, ఇంగ్లాండ్లో నియమితుడయ్యాడు. తరువాత, అతను గ్రేట్ బ్రిటన్ అంతర్జాతీయ మంత్రివర్గ మండలికి బిషప్ ఎన్నికయ్యాడు. 2003లో, అతను టెలివిజన్ ద్వారా కూడా బోధించడం ప్రారంభించాడు, ఒక కార్యక్రమం ప్రసారం చేయబడింది. ప్రస్తుతం అతని ప్రసంగాలు నెలకు 6వందల కంటే ఎక్కువ కార్యక్రమాలతో ప్రసారం చేయబడుతున్నాయి, 16 భాషలలో ప్రసారం అవుతున్నాయి. దాదాపు 300 మిలియన్ల మంది ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. సతీష్ కుమార్ 2005లో 25 మందితో కల్వరి ఆలయాన్ని స్థాపించాడు. 15 సంవత్సరాలలో, ఇది 10 క్యాంపస్లలో 3 లక్షల మంది సభ్యులకు పెరిగింది. ప్రస్తుతం, హైదరాబాద్ మియాపూర్ లోని కల్వరి ఆలయం ప్రపంచంలో రెండవ అతిపెద్ద చర్చి. ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు, పెద్దలు, పిల్లలు మహిళలు భారీ సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేశారు.

# జర్నలిస్టుల విభజన సరికాదు...

**–నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ డిమాండ్...**

**వేములవాడ డిసెంబర్ 25 (మన వార్త )**రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులను రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులుగా విభజించడం



సరికాదని, ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని టీయూడబ్ల్యూజే హెచ్□143 వేములవాడ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.నిఅక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 252ను సవరించి, డెస్క్‌ల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకూ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. అలాగే డెస్క్ జర్నలిస్టులకు బస్ పాస్‌ల అంశంపై సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.నిఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, మీడియా రంగంలో రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు ఇద్దరూ వర్కింగ్ జర్నలిస్టుల కిందికే వస్తారని తెలిపారు. అలాంటి వారిని విభజించడం సమంజసం కాదన్నారు. ఒకరిని ఎక్కువగా, మరొకరిని తక్కువగా చూసేలా మీడియా అకాడమీ, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం తగదని ప్రశ్నించారు.నిడెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వబోమని, మీడియా కార్డుల పేరుతో కొత్త కార్డులు జారీ చేస్తామని చెప్పడం సరికాదన్నారు. ఇది డెస్క్ జర్నలిస్టులను రెండో తరగతి పౌరులుగా చూడడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న అక్రిడిటేషన్ హక్కును హరించడం తగదన్నారు.నిప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్న ఇండ్ల స్థలాల కేటాయింపుల విషయంలో స్క్రీనింగ్ చేసేందుకే ఈ విభజన అన్న అనుమానాలు జర్నలిస్టుల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జర్నలిస్టులకు అన్ని విధాలా సంక్షేమ ఫలాలు అందించి జర్నలిస్టు పక్షపాతిగా సేవలందించారని గుర్తు చేశారు.నిఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ పిలుపు మేరకు జర్నలిస్టుల హక్కుల కోసం ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రెస్ అకాడమీ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ 252ను సవరించి జర్నలిస్టుల హక్కులను కాపాడాలని, లేనిపక్షంలో జిల్లా, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని మహమ్మద్ రఫీ హెచ్చరించారు. జర్నలిస్టులంతా ఈ ఆందోళనల, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజల సౌకర్యార్థం రోడ్ల ఏర్పాటుకు చర్యలు

**–రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి...**

**మంచిర్యాల, డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):** ప్రజల సౌకర్యార్థం చెన్నూరు నియోజకవర్గంలో అంతర్గత రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్



వెంకటస్వామి తెలిపారు. గురువారం జిల్లాలోని మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం చేపట్టి దాదాపు 70 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లో 12 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్మశాన వాటిక కొరకు సాంకేతిక అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, అంబేద్కర్ భవన్ నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం లో భాగంగా చెన్నూరు, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలలో 100 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు కేటాయించడం జరిగిందని, అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొదటి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మరో విడతలో అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మందమర్రిలో బస్సు సౌకర్యంపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మందమర్రిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధుల ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో రహదారులు, మురుగు కాలువలు, సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా నివాళులు..

**–ఇల్లంతకుంట బీజేపీ కార్యాలయంలో పూలమాలలతో ఘన నివాళి...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ,వాజ్‌పేయి దేశాభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకొని ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి నాయిని శ్రీనివాస్,సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్,మ్యకల మల్లేశం,మామిడి హరీష్,మండల నాయకులు కామల్ల ఎల్లేష్,లోంకోజు చంద్రం,చిట్యాల శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు బొల్లం రాంసాగర్‌తో పాటు బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ పండగను మతసామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలి

**–రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి...**

**మంచిర్యాల, డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):** క్రిస్మస్ పండుగను ప్రజలందరూ మతసామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని సోమగూడెంలో గల కల్వరి చర్చి లో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రజలు ప్రతి పండుగను మతసామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని, ఈ నేపథ్యంలో క్రిస్మస్ పండుగకు హాజరు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని, వారికి చేయూత అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని, ప్రజా సేవ చేయడం అదృష్టంగా భావించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన నిరుపేదలకు అందే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగానికి ప్రతీక అని, ప్రతి చర్చి కు పెయింటింగ్, విద్యుత్ దీపాలంకరణ కొరకు 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## గొర్రె,మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ...



**ఇల్లంతకుంట,డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో గురువారం గొర్రె మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నరయ్య,ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రె మేకలు ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే గొర్రెల పెంపకదారుల జీవన భద్రత బలపడుతుందని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమని,ఇటువంటి కార్యక్రమాలు పెంపకదారులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ పూర్ణచంద్రిక,అసిస్టెంట్ చంద్రయ్య వార్డు సభ్యులు లింగంపల్లి అనిల్,బండారి లావణ్య,మరియు గొర్రెలు మేకల కాపలాదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం- రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**–రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి...**

**మంచిర్యాల, డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):**ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట్ స్వామి తెలిపారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం కొరకు చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జైపూర్ మండలంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ నిర్మాణం కొరకు 25 లక్షల రూపాయలు మంజూరు చేసి త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జైపూర్ మండలంలో మూసివేసిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోగల నర్సరీ తిరిగి ప్రారంభించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధికి అనేక అవకాశాలు కల్పించి మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అవసరం ఉన్నచోట 20 లక్షల రూపాయల వ్యయంతో ఇందిరా మహిళా భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య సేవలు బలోపేతం చేసే దిశగా చర్యలు కలెక్టర్

**–రంతర తనిఖీలతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు...**

**–ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలనలో కలెక్టర్ వెల్లడి...**

**చిన్నశంకరంపేట డిసెంబర్ 25 ( మన వార్త ప్రతినిధి )** ఆరోగ్య సేవలు బలోపేతం చేసే దిశగా జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిరంతర తనిఖీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.నిగురువారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు . పీహెచ్ సీలోని హాజరు పట్టికను పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలను మెరుగుపరచడం మరియు సిబ్బంది జవాబుదారీతనం పెంచడం కోసమే ఈ సందర్శనల ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## తారతమ్యాలు లేకుండా ప్రతి పండుగను కలిసి జరుపుకోవాలి

**–రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి...**

**మంచిర్యాల, డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):**కుల, మత తారతమ్యాలు లేకుండా ప్రతి పండుగను ప్రజలందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల ఐఈఎం చర్చ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రతి పండుగను ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రజలందరూ సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగానికి ప్రతీక అని, ప్రతి చర్చ్ కు పెయింటింగ్, విద్యుత్ దీపాలంకరణ కొరకు 30 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అర్హులైన మైనారిటీ విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించేందుకు 20 లక్షల రూపాయలతో పాటు ఒక ప్రయాణం ఉచితంగా అందిస్తుందని, విద్యార్థులకు ఉపకార వేతనాలు, అడ్మిషన్ రుసుములు వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు అందిస్తున్న కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు జనవరి 1వ తేదీ నుండి కుట్టు మిషన్ల పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని, వారికి చేయూత అందించి అభివృద్ధిలోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై, 29 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, చెన్నూరు నగర అభివృద్ధి కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. టిఎమ్ఐడిసి నుండి అభివృద్ధి కొరకు 100 కోట్ల రూపాయలు మంజూరు చేసే అవకాశం ఉందని, చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. జైపూర్, భీమారం మండలాలలో అంబేద్కర్ భవన్, 25 లక్షల రూపాయలతో జగ్జీవన్ రామ్ భవన్, 25 లక్షల రూపాయలతో షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియాను అరికట్టడం జరిగిందని, అధికారులు ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన పేదలకు ఇండ్లు నిర్మించేందుకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నామని తెలిపారు. సాండ్ బజార్ ద్వారా 2 వేల రూపాయలకు ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే వేసవికాలంలో చెన్నూరు నియోజకవర్గంలో నీటి సమస్య లేకుండా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇప్పటివరకు 6 వేల ఇండ్లు బేస్మెంట్, 2 వేల 300 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు పూర్తయ్యాయని, స్లాబ్ లెవెల్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారుల ఖాతాలో 4 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. 11 ఇండ్లు పూర్తి చేయబడి లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇండ్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భూమి కలిగి ఉండి అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా అవసరాలు తీర్చేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ..



**–అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన ప్రాంగణం...**

**ఇల్లంతకుంట డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి);** ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్తలు ముత్యం బాల గౌడ్ (కన్నెస్వామి),ముత్యం కిరణ్ గౌడ్ గురువారం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దైవ సమానులు,అయ్యప్ప స్వామి గురు పూజ్యులు,శ్రీ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామివారికి విశేష అభిషేకాలు,పేట తుల్లి,అన్నప్రసాద వితరణ,పలు సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజుశర్మ,గురుస్వాములు ఎర్రోజు గోపాల చారి,బిల్లా రఘువీర్,కామల్ల ఎల్లయ్య,ఎలుక దేవయ్య,ముంజ భూపతి,ఈదుల రవీందర్ రెడ్డి,సింగిరెడ్డి రమణారెడ్డి,అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతారం నూతన సర్పంచ్‌కు రజక సంఘం ఘన సన్మానం..



**ఇల్లంతకుంట,డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ను గురువారం గ్రామ రజక సంఘం సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. గ్రామ సంక్షేమం కోసం ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రజక సంఘం మహిళ అధ్యక్షురాలు చింతల తాడెం పోచవ్వ,గ్రామ రజక సంఘం అధ్యక్షుడు మునిగంటి నారాయణ,ఉపాధ్యక్షుడు వర్కోల్ శ్రీనివాస్,చింతలతాడెం దుర్గయ్య,మల్లేశం,రాములు బలరాం సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బేతస్త మినిస్ట్రీస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మందమర్రి, డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):**పట్టణంలోని బేతస్త మినిస్ట్రీస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరై, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కొరియోగ్రఫీ పాటలు, స్కిట్ అలాగే క్యాండిల్ సర్వీస్ ను నిర్వహించారు. బేతేస్త మినిస్ట్రీస్ ఫౌండర్ పాస్టర్ జైపాల్ రెడ్డి ఏసుక్రీస్తు ప్రేమను తెలియపరుస్తూ, చక్కని వర్తమానం అందించారు. అనంతరం భోజనాలు స్వీట్స్ పంపిణీ చేశారు.

## నిర్మాణ దశలోనే మందమర్రి కోర్టు – ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో?



**మందమర్రి, డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):**పట్టణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కోర్టు ప్రారంభం ఇంకా అనిశ్చితిలోనే కొనసాగుతుంది. కోర్టు భవనం పనులు ఇప్పటికీ నిర్మాణ దశలోనే ఉండటంతో, ప్రారంభ తేదీపై స్పష్టత లేకుండా పోయింది. దీంతో ప్రజలకు న్యాయం అందుబాటులోకి రావడం మరింత ఆలస్యం అవుతుంది. "కోర్టు మంజూరు చేసి చేతులు దులుపుకోవడం కాదు, అది పనిచేసే వరకు బాధ్యత వహించాలి" అన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతుంది. నిమొత్తానికి, మందమర్రిలో కోర్టు భవనం ఇంకా నిర్మాణ దశలోనే ఉండటం ప్రజల సహనాన్ని పరీక్షిస్తోంది. సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, నిర్మాణ పనులను వేగవంతం చేసి, కోర్టును త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. న్యాయం ఆలస్యం కావడం అన్యాయమే అన్న సత్యాన్ని అధికారులు గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ నివాజ్ పాయ్ జయంతి వేడుకలు..

**జమ్మికుంట, డిసెంబర్ 25( మన వార్త ప్రతినిధి):**బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పాయ్ జయంతి వేడుకలునిపట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు అధ్వర్యంలో




పార్టి శ్రేణులు నిగాంధీ చౌరస్తాలో వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ వాజపేయి గొప్ప కవిగా, దేశభక్తుడిగా, దేశం కోసం అహర్నిశలు శ్రమించి దేశ సేవ చేసిన మహనీయుడు అని కొనియాడారు.రాజకీయ నాయకులలో అజాత శత్రువు గా పేరుగాంచిన అటల్ జీ అని చెప్పారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయని, పార్టీలు ఏర్పడతాయి, కనుమరుగవుతాయి కానీ దేశం మాత్రం శాశ్వతంగా ఉంటుందని వాజపేయి చెప్పిన మాటలను గుర్తు చేశారు. భావితరాలకు అటల్ జీ జీవితం స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. భారతరత్న అటల్ బీహారి వాజ్ పాయ్ జయంతి రోజున సుపరిపాలన దినోత్సవం కేంద్రప్రభుత్వం ప్రకటించిందన్నారు.అటల్ జి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. నిఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకొటి గణేష్, రాజేష్ ఠాకుర్, మాచనపల్లి ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప, గంగాభవాని, బూరుగుపల్లి రాము, తూడి రవిచందర్, వేముల జగన్, ఉడుగుల మహెందర్, కురిమిళ్ళ అశోక్, రామస్వామి, ముకుందా సుధాకర్, యాంసాని సమ్మయ్య, మురికి మహేష్, బొజ్జ శరత్, నాగపూరి విజయ్, దొడ్డే వేణు, ముదాం సురేష్, సిరియాల విజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**-వీరభద్రవరం సర్పంచ్ షోలం హోంపతి...**


**వెంకటాపురం డిసెంబర్ 25 మనవార్త** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామంలో



చేర్చి లలో కేక్ కటింగ్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ షోలం హోంపతి.గ్రామ సర్పంచ్ హోంపతి చర్చిలకు ఆర్థిక సహాయం.క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవ సోదరసోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఏసు ప్రభువు బోధించిన ప్రేమ,కరుణ,శాంతి మార్గాలు ప్రపంచ మానవాళికి ఎల్లప్పుడూ దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు.క్రీస్తు ఉపదేశాలను ఆదర్శంగా తీసుకుని అన్ని మతాల సంక్షేమం,సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా అంకితభావంతో ముందుకు పోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాంచెర్ల నాగేశ్వర్రావు,బట్ట నాగేందర్, మాటూరి సుదర్శన్, షోలం సుధాకర్,పోడెం సురేష్,పాస్టర్ కొప్పుల మల్లయ్య,కట్టం డేవిడ్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## అసత్య ఆరోపణలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు..

**-నిజాయితీ గల జర్నలిజాన్ని గౌరవిస్తాం....**
**-బ్లాక్ మెయిలింగ్ చేస్తే సహించం...**
**-మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు...**



**జమ్మికుంట, డిసెంబర్ 25( మన వార్త ప్రతినిధి)**గత కొంతకాలంగా జమ్మికుంట పట్టణం, దర్మారం శివారులో ఉన్న అంజనా టౌన్‌షిప్ పై కావాలనే సాగుతున్న అసత్య, అవాస్తవ, ఆధారరహిత ప్రచారాలు పట్టణ ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నంగా మారుతున్న నేపథ్యంలో, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు గట్టి, స్పష్టమైన, చట్టబద్ధమైన స్పందనతో ముందుకు వచ్చారు.నిమీడియా ముసుగులో కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత స్వార్థాలు, రాజకీయ కక్షలు, భూదందాల ఆశలతో కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ అంజనా టౌన్‌షిప్ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునేలా జరుగుతున్న ఈ అసత్య ప్రచారాలను ఇకపై సహించబోమని స్పష్టంగా హెచ్చరించారు.ఈ నేపథ్యంలో జమ్మికుంట పట్టణంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, అంజనా టౌన్‌షిప్‌కు సంబంధించిన అన్ని అనుమతులు, లేఅవుట్ పత్రాలు, ప్రభుత్వ శాఖల ఆమోదాలు, చట్టబద్ధ రికార్డులు, భూమి హక్కులకు సంబంధించిన ఆధారాలు మీడియా ముందు ఉంచారు. టౌన్‌షిప్ పూర్తిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం, చట్టసమ్మతంగా అభివృద్ధి చేయబడుతోందని, ఎలాంటి అక్రమాలు లేవని ఆధారాలతో సహా వివరించారు.నిఅదేవిధంగా వాస్తవాలను తెలుసుకోకుండా, ఒక్క పక్షపు సమాచారం ఆధారంగా, కావాలనే తప్పుడు వార్తలు ప్రచురించిన సంబంధిత పత్రికలు మరియు టీవీ చానళ్లకు లీగల్ నోటీసులు పంపించినట్లు తెలిపారు. ప్రజలలో భయాందోళనలు సృష్టించే విధంగా అసత్య వార్తలు ప్రచారం చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కు, కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అసత్య ప్రచారాల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరో గుర్తించి, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.నినిజాయితీగా పనిచేస్తున్న సంస్థలు, వ్యక్తులను దెబ్బతీయాలనే ఉద్దేశంతో జరుగుతున్న ఈ రకమైన ప్రచారాలు సమాజానికి హానికరమని, ప్రజలు వాస్తవాలను గ్రహించి అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలనే కుట్రలను జమ్మికుంట ప్రజలు ఎప్పటికీ సహించరని ధీమా వ్యక్తం చేశారు.చివరగా, నిజాయితీగల జర్నలిజాన్ని గౌరవిస్తామని, కానీ అసత్యాలు, తప్పుడు ఆరోపణలు, బ్లాక్‌మైలింగ్ తరహా ప్రచారాలు చేస్తే మాత్రం చట్టపరమైన పోరాటం తప్పదని తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు అన్నారు.

## ఆపదలో ముందున్న యువ సర్పంచ్



**-సర్పంచ్ మామిడి రాజు...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 25 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన యువ సర్పంచ్ మామిడి రాజు ఊరి కష్ట సమయంలో ముందుండి సహాయం చేసే నాయకుడని మరోసారి ప్రదర్శించారు.గురువారం ఇల్లంతకుంట గ్రామానికి చెందిన కూనబోయిన పోచయ్య అనారోగ్యంతో మృతిచెందగా,సర్పంచ్ మామిడి రాజు ఆ కుటుంబానికి దగ్గరగా భరోసా ఇస్తూ,అంత్యక్రియలు పూర్తయ్యేవరకు అండగా నిలిచారు.అలాగే,ఆయన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆ కుటుంబానికి రూ. 10,వేలు ఆర్థిక సహాయం అందించారు.సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ,ప్రజల బాధలో ముందుండటం నాయకుడి బాధ్యత.ఊరి ప్రతి ఆపదలో సహాయం అందించటం నా బాధ్యత అని పేర్కొన్నారు.

## బసానుకుంట చెరువులో పడి మహిళ మృతి



**సిద్దిపేట జిల్లా,డిసెంబర్ 25,( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బెల్దే పద్మ (55), భర్త నాగరాజు, గురువారం ఉదయం గ్రామ శివారులో ఉన్న బసానుకుంట చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.ఉదయం 8 గంటల ప్రాంతంలో చెరువు వద్దుగా వెళ్తున్న స్థానికులు నీటిలో మృతదేహాన్ని గమనించి గ్రామస్తులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు.మృతురాలి భర్త నాగరాజు ఫిర్యాదు మేరకు మార్కుక్ మండల ఎస్సై దామోదర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## పదకొండు నెలల అబ్బాయి గుండె ఆపరేషన్ కి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సాయం



**కల్వకుర్తి. డిసెంబర్ 25. మన వార్తా ప్రతినిధి** తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిననిరుపేద కుటుంబానికి చెందిన గుండె సమస్యతో బాధపడుంతున్న నిఆంజనేయులు గౌడ్ అనే కుమారుడు 11 నెలల అబ్బాయి గుండె ఆపరేషన్ కి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 25000 రూపాయలు అబ్బాయి తండ్రి ఆంజనేయులు గౌడ్ కి చెక్కుని మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ టిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు శ్రీను నరేష్ గౌడ్ వెంకటయ్య శ్రీను లక్ష్మయ్య మహేష్ యాదయ్య పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శబిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగులజోగయ్య,కన్యాకుమారి



**వెల్దండ డిసెంబర్ 25 మన వార్త ప్రతినిధి** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కమ్మరి అమృతమ్మ గారు అనారోగ్యంతో మరణించడంజరిగింది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య,కన్యాకుమారి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది. కుటుంబం అధైర్య పడకుండా ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,మాజీ ఎంపిటిసి చలిచీమల నిరంజన్,మాజీ ఎంపీటీసీ లింగం,పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి,12 వ వార్డు మెంబర్ సిర్సనగండ్ల శేఖర్,మాజీ ఎంపిటిసి లింగం,పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము నాగయ్య,బిజెపి నాయకులు రంగరాతి శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు కోట్ల శేఖర్, అంజయ్య,తుంగ శ్రీను,కట్ట అనిల్,కూన భాస్కర్, సురేశ్,నారాయణరెడ్డి, కోట్ల శేఖర్, రేవల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

**జమ్మికుంట/హుజురాబాద్,డిసెంబర్25( మన వార్త ప్రతినిధి):** క్రీస్తు జన్మదినం కావున ఉదయం నుంచే క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నూతన వస్త్రాలతో చర్చిలో ప్రవేశించారు. పిల్లల నాట్యాలతో యూత్ స్కిట్స్ తో క్రీస్తు పుట్టిన నాటికలతో క్రైస్తవులను



ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా రాంపూర్ సర్పంచ్ ముశం సంగీత గణేష్, రంగాపూర్ సర్పంచ్ కుంట అరుణ తిరుపతిరెడ్డిలు హాజరయ్యారు. ఇరు గ్రామాల సర్పంచ్ లు మాట్లాడుతూ క్రిస్మస్ రోజు మేము చర్చ్ లో గడపడం గొప్ప ఆనందంగా ఉందని, క్రీస్తుపుట్టుక ప్రజలకు చాలా మేలు చేసిందని బైబిల్ ప్రవచనాలు సత్ప్రవర్తనకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. చర్చ్ ఫాదర్ నెల్సన్ మాట్లాడుతూ ఈ డిసెంబర్ 25 క్రీస్తు పుట్టిన రోజు ఒక భారత దేశం లోనే కాకుండా ప్రపంచమంతా ఒకే రోజున జరుపుకుంటారని, క్రైస్తవ్యం ఒక మతం కాదని ఒక చక్కని మార్గమని, బైబిల్ ఒక మత గ్రంథం కాదని ఒక మహ్నోన గ్రంథమని తెలిపారు. హాజరైన పేద విధవ రాండ్లకు బొడ్డు రాజరత్నం కమల కుటుంబం 15 మందికి సర్పంచుల చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. సర్పంచ్ లను మరియు చర్చ్ సభ్యులు బండ మాధవి రమేష్ వార్డ్ మెంబర్ గా గెలిచినందుకు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. చర్చ్ ఫాదర్ నెల్సన్ చేస్తున్న మంచి కార్యక్రమాలను బట్టి సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు ఫాదర్ నెల్సన్ సుదిన దంపతులను సన్మానించారు. అనంతరం చర్చ్ ఫాదర్ తో సహా అతిధులందరూ కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం క్రైస్తవులతో పాటు హాజరైన ప్రతి ఒక్కరికి క్రిస్మస్ విందును ఏర్పాటు చేశారు.

## దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు పంపిణీ..



**జమ్మికుంట, డిసెంబర్ 25( మన వార్త ప్రతినిధి):**ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మధ్యప్రదేశ్ ఐఏఎస్ పరికి పండ్ల నరహరి ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి హైదరాబాద్ సహకారంతో ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ కార్యక్రమాన్ని దివ్యంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ తెలిపారు. ఈనెల 27, 28 తేదీలలో వరంగల్ పట్టణంలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ కొత్తవాడ ఎం.వి కాలనీలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి జైపూర్ టెక్నాలజీ తయారుచేసిన కృత్రిమ కాళ్లను ఉచితంగా పంపిణీ చేసి వైద్యుల సమక్షంలో అమర్చనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి శోభాయాత్ర..



**జమ్మికుంట, డిసెంబర్ 25( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి శోభాయాత్ర గురువారం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. మణికంఠుని నామస్మరణతో పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తుల కోలాటాలు, డప్పు వాయిద్యాల విన్యాసాలు యాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామివారి శోభాయాత్రను చూసేందుకు భక్తులు బారులు తీరారు.శోభాయాత్ర శ్రీ అయ్యప్ప స్వామి దేవాయలం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు కొనసాగింది.శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కోనేరులో బ్రహ్మశ్రీ గొడవర్తి శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చారణల అయ్యప్ప స్వామి కి చక్ర స్నానం చేయించారు. శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.నిఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ సిరిమల్ల జయేందర్ గురుస్వామి, అయ్యప్ప గురు స్వాములు, స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ టెండర్‌పై పిల్ కొట్టివేత



**–ఏడాది తర్వాత నిబంధనలపై సవాల్ అనుచితంనిబిడ్డింగ్‌లో మూడు సంస్థలు పాల్గొన్నాయ...**
**–ధర్మాసనం వ్యాఖ్యనిఎల్ 1 సంస్థకు కేటాయింపులో తప్పేమీ లేదని స్పష్టం...**

**అమరావతి,** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు కోసం ఖరారు చేసిన టెండర్‌పై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బుధవారం విచారణ అనంతరం కొట్టివేసింది. టెండర్ నోటిఫికేషన్ జారీ అయిన ఏడాది తర్వాత అందులోని నిబంధనలను సవాల్ చేయడం ఏమిటని పిటిషనర్‌ను ధర్మాసనం ప్రశ్నించింది. ఈ ప్రాజెక్టు బిడ్డింగ్‌లో మొత్తం మూడు సంస్థలు పాల్గొన్నాయని, అందులో ఎల్□1గా నిలిచిన సంస్థకు టెండర్ కేటాయిస్తే తప్పేముందని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించగా, పిటిషనర్ తరఫున న్యాయవాది మెట్ల చంద్రశేఖర్ వాదనలు వినిపించారు. టెండర్ నిబంధనలపై అభ్యంతరాలు ఉంటే బిడ్డింగ్‌లో పాల్గొన్న సంస్థలే కోర్టును ఆశ్రయించాలని, మూడో వ్యక్తులు ప్రజాప్రయోజన వ్యాజ్యాల ముసుగులో ఇలాంటి పిటిషన్లు వేయడానికి వీలులేదని అడ్వకేట్ జనరల్ వాదించారు. పిల్ దాఖలు చేసే ముందు కనీస అధ్యయనం కూడా చేయలేదని ఆయన పేర్కొన్నారు.నిపిటిషనర్ వాదనలు సమంజసంగా లేవని నిర్ధారించిన హైకోర్టు, టెండర్ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు కనిపించలేదని వ్యాఖ్యానిస్తూ పిల్‌ను కొట్టివేసింది. దీంతో అమరావతిలో అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులకు న్యాయపరమైన అడ్డంకులు తొలగినట్లయింది.

## అనుమానంతో భార్య హత్య: అనకాపల్లిలో దారుణం



**–ఎలమంచిలిలో కాపురం కూల్చిన అనుమానంనిస్క్రూడ్రైవర్‌తో కిరాతక దాడినికేసు నమోదు చేసి దర్యాప్తు...**

**అనకాపల్లి,** అనుమానం ఒక్కసారి మనసులో బీజం పడితే కాపురాలు కూలిపోతాయని మరోసారి రుజువైంది. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పట్టణంలో అనుమానంతో భర్త భార్యను అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన కలకలం రేపింది. బతుకుతెరువు కోసం ఉత్తరాఖండ్ నుంచి వచ్చిన దంపతులు ఎలమంచిలిలో పాత ఇనుము దుకాణాన్ని లీజుకు తీసుకుని జీవనం సాగిస్తున్నారు. భార్య తరచూ ఫోన్‌లో మాట్లాడుతుండటాన్ని గమనించిన భర్త ఆమెపై అనుమానం పెంచుకున్నాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగినట్లు తెలుస్తోంది. ఫోన్‌లో మాట్లాడటం కొనసాగుతుండటంతో ఆగ్రహంతో ఊగిపోయిన భర్త, స్క్రూడ్రైవర్‌తో ఆమెపై దాడి చేసి ప్రాణాలు తీసినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.నిఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. అనుమానం పేరుతో కుటుంబాల్లో పెరుగుతున్న హింసపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## రుషికొండ ఐకానిక్ ప్రాజెక్టుపై లగ్జరీ హోటల్ బ్రాండ్ల ఆసక్తి



**– తాజ్, లీలా, అట్మాస్ఫియర్ కోర్ సంస్థల ముందడుగు...**
**– ప్రీమియం టూరిజం కేంద్రంగా రుషికొండ అభివృద్ధి...**
**– విశాఖకు గ్లోబల్ బ్రాండింగ్, పెట్టుబడులకు ఊతం...**

**విశాఖపట్నం,**విశాఖపట్నంలోని రుషికొండ ఐకానిక్ ప్రాజెక్టుపై దేశ, అంతర్జాతీయ స్థాయి లగ్జరీ హోటల్ బ్రాండ్లు ఆసక్తి చూపుతున్నాయి. రుషికొండలో నిర్మించిన ఐకానిక్ భవనాలను నిర్వహించేందుకు తాజ్ గ్రూప్, ది లీలా గ్రూప్, అట్మాస్ఫియర్ కోర్ వంటి ప్రముఖ సంస్థలు ముందుకు రావడం విశేషంగా మారింది.నిఈ ప్రాజెక్టు అమలుతో రుషికొండ ప్రాంతం ప్రీమియం లగ్జరీ టూరిజం, హాస్పిటాలిటీ గమ్యస్థానంగా రూపాంతరం చెందనుందని అధికారులు భావిస్తున్నారు. సముద్రతీరానికి సమీపంలో ఉన్న ఈ ఐకానిక్ భవనాలు, లగ్జరీ హోటల్ సేవలతో కలసి దేశీయ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే అవకాశముందని అంచనా వేస్తున్నారు.నిరుషికొండ ఐకానిక్ ప్రాజెక్టు ద్వారా విశాఖపట్నం హైఎండ్ టూరిజానికి కీలక కేంద్రంగా మారనుంది. అంతర్జాతీయ స్థాయి హోటల్ బ్రాండ్లు అడుగుపెట్టడం వల్ల నగరానికి గ్లోబల్ బ్రాండింగ్ లభించడమే కాకుండా, పెట్టుబడిదారుల విశ్వాసం మరింత బలపడనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.నిపర్యాటక రంగ విస్తరణతో పాటు ఉపాధి అవకాశాలు పెరగడం, అనుబంధ రంగాల్లో ఆర్థిక చలనం రావడం ఈ ప్రాజెక్టు ద్వారా సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. రుషికొండ అభివృద్ధి విశాఖపట్నాన్ని అంతర్జాతీయ టూరిజం మ్యాప్‌లో మరింత బలంగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు.

## గ్రామీణ ప్రజలకు సంక్రాంతి కానుకగా అన్న క్యాంటీన్లు




**–రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 70 క్యాంటీన్ల ప్రారంభంనిజనవరి 13 15 మధ్య ప్రారంభానికి ప్రణాళిక...**
**–పూటకు రూ.5కే మూడు పూటల భోజనం...**

**అమరావతి,** :గ్రామీణ ప్రజలకు సంక్రాంతి కానుకగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో ఒకేసారి 70 అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్న క్యాంటీన్ల నిర్మాణ పనులను జనవరి 10లోగా పూర్తి చేసి, జనవరి 13 నుంచి 15 మధ్య ప్రారంభించే యోచనలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటికే పట్టణ, నగర ప్రాంతాల్లో 205 అన్న క్యాంటీన్లను ప్రారంభించి విజయవంతంగా కొనసాగిస్తోంది. ఈ క్యాంటీన్ల ద్వారా రోజూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటల భోజనాన్ని పూటకు కేవలం రూ.5కే అందిస్తున్నారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో రోజుకు రెండు లక్షల మందికిపైగా ప్రజలు అన్న క్యాంటీన్ల ద్వారా భోజనం చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.నిగ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యేలు చేసిన విజ్ఞప్తుల నేపథ్యంలో ప్రభుత్వం మరో 70 క్యాంటీన్లను మంజూరు చేసింది. గ్రామీణ పేదలు, కూలీలు, వృద్ధులు, ప్రయాణికులకు ఈ క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రజలకు ఇది పెద్ద ఊరటగా మారనుందని పేర్కొన్నారు. పట్టణాలు, నగరాల్లో కొనసాగుతున్న 205 అన్న క్యాంటీన్ల ద్వారా ఇప్పటి వరకు 7.20 కోట్ల మందికిపైగా పేదలకు ఆహారం అందించినట్లు ప్రభుత్వం తెలిపింది. వీరిలో 3.16 కోట్ల మంది మధ్యాహ్న భోజనం చేయగా, 2.62 కోట్ల మంది ఉదయం అల్పాహారం, 1.42 కోట్ల మంది రాత్రి అల్పాహారం పొందారు. విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అన్న క్యాంటీన్లకు అత్యధిక స్పందన లభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పేదలకు ఆకలి తీరేలా, భోజన భద్రత కల్పించడమే అన్న క్యాంటీన్ల ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం విస్తరించడంతో సామాన్య ప్రజలకు మరింత మేలు చేకూరనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సవరించినదా లేక ఆలస్యమా..




**హైదరాబాద్** ఆదాయపు పన్ను శాఖ తాజాగా అనేక మంది పన్ను చెల్లింపుదారులకు సందేశాలు, ఈమెయిల్‌ల ద్వారా హెచ్చరికలు పంపుతోంది. ఇప్పటికే దాఖలు చేసిన ఆదాయపు పన్ను రిటర్న్‌లలో కొన్ని లోపాలు, అసమతుల్యతలు గుర్తించినట్లు, వాటి కారణంగా రీఫండ్ ప్రక్రియ నిలిపివేసినట్లు ఈ సమాచారంలో స్పష్టం చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో డిసెంబర్ 31, 2025లోపు సరైన రిటర్న్‌ను తిరిగి దాఖలు చేయాలని పన్ను శాఖ సూచిస్తోంది. అయితే సవరించిన రిటర్న్ వేయాలా, లేక ఆలస్యమైన రిటర్న్ వేయాలా అనే సందేహం చాలా మందిని వేధిస్తోంది.నిసకాలంలో ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసిన తర్వాత అందులో తప్పులు గుర్తిస్తే దాన్ని సవరించిన రిటర్న్‌గా పరిగణిస్తారు. ఆదాయాన్ని పూర్తిగా చూపించకపోవడం, ఏదైనా ఆదాయాన్ని చేర్చడం మర్చిపోవడం, తప్పు మినహాయింపులు తీసుకోవడం, లెక్కల్లో పొరపాట్లు జరగడం లేదా తప్పుడు ఫారం ఎంపిక చేయడం వంటి లోపాలు దీనికి కారణాలు కావచ్చు. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం నిర్ణీత గడువులోపు ఈ రకమైన పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. ఈ గడువులోపు సవరించిన రిటర్న్ దాఖలు చేస్తే అదనపు జరిమానాలు ఉండవు. అలాగే రీఫండ్ సరిగ్గా ప్రాసెస్ కావడానికి ఇది సహాయపడుతుంది.నిఅయితే అసలు గడువు తేదీలోపు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయని వారు ఆలస్యమైన రిటర్న్ వేయాల్సి వస్తుంది. సాధారణంగా వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు జూలై 31 చివరి తేదీగా ఉంటుంది. ఆ తేదీ మిస్ అయితే తర్వాత రిటర్న్ వేయడం ఆలస్యమైన రిటర్న్‌గా పరిగణిస్తారు. దీనివల్ల ఆలస్య రుసుములు, వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. అంతేకాదు, వ్యాపార నష్టాలను వచ్చే సంవత్సరాలకు ముందుకు మోసుకెళ్లే అవకాశం వంటి కొన్ని పన్ను ప్రయోజనాలు కూడా కోల్పోతారు.నిడిసెంబర్ 31, 2025 తేదీ ప్రత్యేకంగా కీలకమైనది. 2025□26 అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి సవరించిన ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయడానికి ఇదే చివరి గడువు. ఈ తేదీ దాటితే సవరించిన రిటర్న్‌కు అవకాశం ఉండదు. జనవరి 1, 2026 తర్వాత అప్‌డేట్ చేసిన రిటర్న్ మాత్రమే దాఖలు చేయగలుగుతారు. అయితే అలా చేస్తే అదనపు పన్ను భారం పడే అవకాశం ఉంది. అందుకే పన్ను శాఖ ముందుగానే హెచ్చరిస్తూ, లోపాలున్న వారు డిసెంబర్ 31లోపు తప్పనిసరిగా సవరించిన రిటర్న్ దాఖలు చేయాలని సూచిస్తోంది.నిసంక్షిప్తంగా చెప్పాలంటే, ఇప్పటికే సమయానికి రిటర్న్ వేసి పొరపాట్లు గుర్తిస్తే సవరించిన రిటర్న్ వేయడం ఉత్తమం. అసలు రిటర్న్ వేయకపోతే మాత్రం ఆలస్యమైన రిటర్న్ తప్ప మరో మార్గం ఉండదు. గడువు దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతి పన్ను చెల్లింపుదారుడు తమ రిటర్న్ వివరాలను ఒకసారి జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైతే డిసెంబర్ 31లోపు సరైన నిర్ణయం తీసుకోవడం అత్యంత అవసరం.

## క్రిస్మస్ ఉదయం బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుదల



**హైదరాబాద్** క్రిస్మస్ పండుగ ఉదయం దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా ఎగబాకాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, డాలర్ బలహీనత, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు కొనసాగడం ధరలకు బలమైన మద్దతుగా మారాయి. ఈ ప్రభావంతో దేశవ్యాప్తంగా బంగారం ధరలు కొత్త గరిష్ఠాలకు చేరాయి.నిడిసెంబర్ 25న ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ.1,39,090గా నమోదైంది. ముంబైలో అదే ధర రూ.1,38,940గా ఉంది. అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాల్లోనూ 24 క్యారెట్ బంగారం ధరలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగాయి. జైపూర్, లక్నో, చండీగఢ్ నగరాల్లో 24 క్యారెట్ బంగారం రూ.1,39,090 వరకు చేరింది. 22 క్యారెట్ బంగారం ధరలు ప్రధాన నగరాల్లో రూ.1,27,360 నుంచి రూ.1,27,510 మధ్య ట్రేడయ్యాయి. ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధరలు సుమారు 73.7 శాతం పెరగడం గమనార్హం.నిఅంతర్జాతీయంగా బంగారం స్పాట్ ధర ఔన్సుకు 4,525.96 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. గోల్డ్‌మాన్ సాక్స్ అంచనాల ప్రకారం 2026 డిసెంబర్ నాటికి బంగారం ధర 4,900 డాలర్ల స్థాయికి చేరే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు బంగారంలో పెట్టుబడులు కొనసాగించడమే ఈ అంచనాలకు ప్రధాన కారణంగా మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.నిఇక వెండి ధరలు కూడా క్రిస్మస్ రోజున భారీగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో కిలో వెండి ధర రూ.2,33,100కు చేరింది. అంతర్జాతీయంగా వెండి స్పాట్ ధర ఔన్సుకు 72.70 డాలర్లుగా ఉంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి వెండి ధరలు విదేశీ మార్కెట్లో 151 శాతం, దేశీయంగా 153 శాతం పెరగడం పెట్టుబడిదారులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. బంగారంతో పాటు వెండిపైనా పెట్టుబడుల ప్రవాహం పెరగడంతో రానున్న రోజుల్లో ధరలు మరింత ఎగబాకే అవకాశాలున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వెహికల్ ఇన్సూరెన్స్ తీసుకునే ముందు ఇవి తప్పక చూడాలి




**హైదరాబాద్** నిత్య జీవితంలో బైక్, కారు ప్రయాణం అనివార్యంగా మారింది. తక్కువ ధరలకు వాహనాలు అందుబాటులోకి రావడంతో సామాన్య కుటుంబాలు కూడా సులభంగా కొనుగోలు చేస్తున్నాయి. అయితే వాహనం కొనుగోలు చేసినంత మాత్రాన సరిపోదు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో వాహన బీమా తప్పనిసరి భద్రతా కవచంగా మారింది. సరైన బీమా ఎంపిక చేసుకుంటే ప్రమాదం, దొంగతనం లేదా నష్ట సమయంలో ఆర్థిక భారం తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు.నిప్రస్తుతం అనేక బీమా సంస్థలు వాహన బీమా పాలసీలను అందిస్తున్నాయి. అందులో ఏది మంచిదో ఎంపిక చేసుకునే ముందు ఆయా సంస్థల సేవలపై పూర్తి అవగాహన అవసరం. క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియో, కస్టమర్ సపోర్ట్, క్లెయిమ్ ప్రక్రియ వేగం వంటి అంశాలను పరిశీలించాలి. త్వరగా క్లెయిమ్ పరిష్కారం చేసే సంస్థను ఎంచుకోవడం లాభదాయకమని నిపుణులు చెబుతున్నారు.నిఇన్స్యూర్డ్ డిక్లేర్డ్ వాల్యూ అంశాన్ని కూడా జాగ్రత్తగా నిర్ణయించుకోవాలి. ప్రీమియం తగ్గించుకోవాలనే ఉద్దేశంతో దీనిని తగ్గిస్తే, ప్రమాదం లేదా వాహనం దొంగతనానికి గురైనప్పుడు వచ్చే పరిహారం తక్కువగా ఉంటుంది. సరైన విలువను నిర్ణయించుకుంటే నష్టం జరిగిన సమయంలో సరిపడా పరిహారం లభిస్తుంది. ఒక సంవత్సరం పాటు క్లెయిమ్ చేయకుండా ఉంటే తదుపరి ఏడాది ప్రీమియంలో రాయితీలు కూడా అందుతాయి.నివాహనానికి యాంటీ థెఫ్ట్ పరికరాలు అమర్చుకుంటే బీమా ప్రీమియంపై అదనపు రాయితీలు లభిస్తాయి. జీపీఎస్ ట్రాకర్లు, గేర్ లాక్స్, ఇంజిన్ ఇమ్మొబిలైజర్లు వంటి భద్రతా పరికరాలు వాహన భద్రతను పెంచడమే కాకుండా ఖర్చును కూడా తగ్గిస్తాయి. ఇలాంటి ఏర్పాట్లు చేసిన వాహనాలకు బీమా సంస్థలు ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నాయి.నిఅత్యల్ప ధరలో లభిస్తుందనే కారణంతో పాలసీని ఎంచుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలసీలో ఏమేం కవరేజీలు ఉన్నాయో, మీ అవసరాలకు అవి సరిపోతాయో పూర్తిగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. సరైన బీమా ఎంపిక చేసుకుంటే వాహనంతో పాటు కుటుంబానికి కూడా భద్రత లభిస్తుందని వారు సూచిస్తున్నారు.

# ఇండియాలో నంబర్ 1 సోప్‌గా సంతూర్




**హైదరాబాద్** భారతీయ వినియోగ వస్తు రంగంలో సబ్బుల విభాగంలో సంతూర్ చరిత్ర సృష్టించింది. విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థకు చెందిన ఈ బ్రాండ్ ఎన్నేళ్లుగా అగ్రస్థానంలో కొనసాగుతున్న లైఫ్‌బాయ్‌ను వెనక్కి నెట్టి దేశంలోనే నంబర్ 1 సోప్‌గా అవతరించింది. గత 12 నెలల కాలంలో సంతూర్ సబ్బుల అమ్మకాలు ఏకంగా రూ. 2,850 కోట్లకు చేరుకోవడం విశేషంగా మారింది.నిసంతూర్ విజయయాత్రలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించింది. 1990ల చివర్లో రాష్ట్రాలవారీగా విస్తరణకు ప్రణాళికలు రూపొందించిన విప్రో, తొలి అడుగుగా ఏపీని ఎంచుకుంది. ఇక్కడ సాధించిన విజయంతో తరువాత తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు సంతూర్ విస్తరించింది. 2012 నాటికి రూ. 1,000 కోట్ల అమ్మకాల మార్కును దాటిన ఈ బ్రాండ్, 2018లో రూ. 2,000 కోట్ల అమ్మకాలతో లక్స్‌ను వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరింది. తాజాగా రూ. 2,850 కోట్ల అమ్మకాలతో దేశంలోనే అగ్రస్థానాన్ని దక్కించుకుంది.నిఈ ఘనతపై విప్రో కన్స్యూమర్ కేర్ సంస్థ సీఈఓ వినీత్ అగర్వాల్ స్పందిస్తూ, వినియోగదారుల అవసరాలను లోతుగా అర్థం చేసుకోవడం, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకపోవడమే ఈ విజయానికి కారణమని తెలిపారు. బృందాల అంకితభావం, భాగస్వాముల సహకారం లేకుండా ఇది సాధ్యమయ్యేది కాదని ఆయన పేర్కొన్నారు.

## చెప్పులు లేకుండా నడవడమే ట్రెండ్..



పాటల విషయంలో, వస్తువుల విషయంలో, ఫుడ్ విషయంలో ఇలా చాలా విషయాల్లో కూడా ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటారు. ప్రస్తుతం ఎక్కడికి వెళ్లాలి అన్నా సరే ఇంటికి ఒక బైక్, లేదా కార్ వంటివి ఉన్నాయి. ఇక రోడ్డు మీద బస్ లు, రైల్వే ట్రాక్ లు, విమానాలు చాలా ఉన్నాయి. పైసామే పరమాత్మ అన్నట్టుగా డబ్బులను బట్టి లగ్జరీగా ఉండవచ్చు. కానీ పూర్వం మన భారత దేశంలో ఎవరు ఎక్కడికి వెళ్ళలనుకున్నా కాళ్లతో నడుస్తూనే వెళ్లేవారు. మరి నడవడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలుసా? రాను రాను నడక పూర్తిగా తగ్గిపోయింది. కేవలం వాకింగ్, జాగింగ్ చేసేవారు మాత్రం పెరిగిపోతున్నారు. అయితే వీటికోసం కూడా ఎన్నోరకాల చెప్పులు, షూస్ అందుబాటులోకి వచ్చాయి. అవసరానికి అనుగుణంగా చెప్పులు, షూలు వచ్చాక డబ్బులు పెట్టి అందమైనవి కూడా కొంటున్నారు. ఇదిలా ఉంటే కాలి నడక ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో ట్రెండ్ గా మారింది. ఒక వ్రతం లాగా దీన్ని పాటిస్తున్నారు అంటే నమ్ముతారా?. కొందరు మార్నింగ్ వాక్ కోసం కాలి నడకని ఎంచుకుంటే.. మరికొందరు చెప్పులు లేకుండా నడవాలి అని కోరుకుంటున్నారు. మన దగ్గర ఇప్పటికే ఇలా చాలా మంది అలవాటు చేసుకున్నారు. ఆరోగ్యం కోసం చాలా మంది పాత పద్దతులనే వాడుతున్నారు. ఇందులో భాగంగా చెప్పులు లేకుండా భూమి స్పర్శను పొందడం అనేది మెల్లిమెల్లిగా మన దేశంలో చాలా మంది అలవాటు చేసుకుంటున్నారు. సామాన్య ప్రజలు మాత్రమే కాదు ప్రముఖులు కూడా ఇదే పని చేస్తున్నారు. ఇప్పుడు కొంతమంది సెలబ్రిటీలు పాదాలతో నడవడం గమనిస్తే ఈ విషయం చాలా అర్థం అవుతుంది. ఇలా ఎవరు ఎక్కడ చెప్పులు లేకుండా నడిచినా వాటి ఉపయోగాలు మాత్రం చాలా ఉన్నాయి అంటున్నారు నిపుణులు. నిప్రకృతి స్పర్శను అనుభవించాలి అంటే నేలను తాకాలట. నేల తగిలేలా కాలు కింద పెట్టి భూమికి ఉన్న రకరకాల స్వభావాలు తాకుతూ ఉంటే ప్రకృతితో ఒక బంధం ఏర్పడుతుంది అంటారు ప్రకృతి ప్రియులు. కాలి నడక వల్ల భూమిలోని నెగిటివ్ ఎనర్జీ శరీరంలోకి ప్రవేశిస్తాయి. మన నిత్యం వాడే ఎలక్ట్రానిక్ పరికరాల వల్ల శరీరంలో పేర్కొన్న అయాన్లను ఇవి బ్యాలెన్స్ చేస్తాయి అంటున్నారు నిపుణులు. ఇలా బ్యాలెన్స్ అవడం వల్ల శరీరంలో ఉన్న వాపులు తగ్గుతాయట. ఇలా జరగడం వల్ల నిద్ర కూడా బాగా పడుతుందట. చెప్పులు లేకుండా నడవడం వల్ల పాదాలలో ఉండే నరాలు క్రమబద్ధంగా తాకిడికి గురై దానివల్ల ఒత్తిడి దూరమయ్యే ఛాన్స్ కూడా ఉందట. శరీరం పూర్తిగా సేద తీరిన భావన కలుగుతుంది. ఇలా నడవడం వల్ల రక్త ప్రసరణ బాగా జరుగుతుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. పాదంపై ఒత్తిడి పెంచడం వల్ల రక్తప్రసరణలో చురుకుతనం వస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యం కూడా పదిలంగా ఉంటుంది.

## సరైన నిద్ర లేదా?




మీరు డేంజర్‌లో ఉన్నట్టే..నిప్రస్తుతం చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధ పడుతున్నారు. నైట్ డ్యూటీలు, రాత్రి ఫోన్ లు, పార్టీలు అంటూ నిద్ర పోకుండా మెలుకువతో ఉంటున్నారు. దీని వల్ల తర్వాత కూడా నిద్ర పట్టడం లేదు. అయితే నిద్ర లేకపోవడం వల్ల, నిద్రలేమి సమస్య సులభంగా వస్తుంది. దీని వల్ల గుండె సమస్య కూడా వస్తుంది. అంతేకాదు మానసిక, శారీరక సమస్యలు.. సహా పలు తీవ్ర వ్యాధులకు కారణం కూడా అవుతుంది. వాస్తవానికి ఆరోగ్యంగా ఉండాలంటే.. 7 నుంచి 8 గంటలపాటు నిద్రపోవాలి.. మరి మీకు సరైనా నిద్ర లేకపోతే ఎలాంటి ప్రమాదాలు, వ్యాధులు వస్తాయో తెలుసుకోండి. ఎవరైనా 8 గంటలు నిద్రపోకపోతే, శరీరంలో కార్టిసాల్ హార్మోన్ పెరగడం ప్రారంభమవుతుంది అంటున్నారు నిపుణులు. దీంతో గుండెపై ఒత్తిడి పెరుగుతుందట. తద్వారా రక్తపోటు పెరిగి.. ఇది గుండె జబ్బులకు దారి తీస్తుంది. అంటే గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల వాపు, ఒత్తిడిని పెంచే హార్మోన్లు శరీరంలో పెరుగుతాయి అంటున్నారు నిపుణులు. ఈ వాపు ధమనికి హాని కలిగిస్తుందట. దీని వల్ల కూడా గుండె జబ్బులు పెరుగుతాయట. నినిద్ర లేకపోవడం వల్ల, గుండె కొట్టుకోవడం సక్రమంగా ఉండదని.. చప్పుడులో మార్పు సంభవించే ప్రమాదం ఉంది అంటున్నారు నిపుణులు. దీనిని అరిథ్మియా అని పిలుస్తారట. ఇది గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుందని.. అందుకే రాత్రి పూట వీలైనంత త్వరగా పడుకోవాలి అని సలహా ఇస్తున్నారు వైద్యులు. రాత్రి పూట మెలుకువగా ఉంటే తినడం కూడా బాగా అలవాటు అవుతుంది. దీని వల్ల ఆకలి కూడా పెరుగుతుంది. ఇలా జరగడం వల్ల తినడం, ఆ తర్వాత ఉచితంగా ఊబకాయం రావడం వంటి సమస్యలు వస్తుంటాయి. గుండె జబ్బులకు ప్రధాన కారణం అధిక బరువు.. కావున జీవనశైలిలో మార్పు చేసుకుంటే ఈ గుండె జబ్బులు కూడా తక్కువ అవుతాయి.ని

## ఆపిల్స్ తీసుకునేటప్పుడు జాగ్రత్త..



ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఒక ఆపిల్ తినాలి అంటారు నిపుణులు. దీనిలో చాలా పోషకాలు ఉంటాయి. కొందరు ఏకంగా వీటిని బ్రేక్‌ఫాస్ట్‌లో తింటారు. ఆపిల్స్ లో ఎక్కువగా ఫైబర్, విటమిన్స్ ఉంటాయి. ఇవి శరీరాన్ని ఎన్నో సమస్యల నుంచి కాపాడుతుంటాయి. అంతేకాదు రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. కానీ ఆపిల్స్ కదా అని ఏవి పడితే అవి తినకూడదు. చూసి మంచివి తీసుకోవాలి. సరైనవి తింటేనే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇంతకీ మంచి వాటిని ఎలా గుర్తించాలో తెలుసా? ఓ సారి చూసేయండి..రుచికరమైన ఆపిల్స్ తినాలి అనిపిస్తే కొనేటప్పుడు అవి చిన్న పరిమాణంలో, సాధారణ బరువు ఉండేలా చూడండి. ఎందుకంటే, పెద్దగా ఉండే యాపిల్స్ త్వరగా చెడిపోయే అవకాశం ఉంటుంది. అదే విధంగా, ఎక్కువగా బరువుగా ఉండే ఆపిల్స్ కూడా మంచివి కాదంటారు నిపుణులు. ఆపిల్స్ సాధారణంగా ఎరుపు, లేత పసుపు, ఆకుపచ్చ రంగుల్లో లభిస్తుంటాయి. చాలా మంది రెడ్ కలర్ ఆపిల్స్‌కి అట్రాక్ట్ అవుతుంటారు. కానీ, లేత ఎరుపు, ఆకపచ్చ, మిక్స్డ్ కలర్ ఆపిల్స్ రెడ్ కలర్ ఆపిల్స్ కంటే తియ్యగా, రుచిగా ఉంటాయి కాబట్టి వీటికే ఎక్కువ ఓటు వేస్తారు. ఆకుపచ్చ ఆపిల్స్ పచ్చిగా ఉండటమే కాదు కాస్త పుల్లగా కూడా ఉంటాయి. పసుపు రంగులో ఉండే ఆపిల్స్ తియ్యగా ఉంటాయి. జ్యూస్ కు కూడా ఇవి బాగుంటాయి. వాసన చూడటం వల్ల కూడా ఆపిల్స్ బాగున్నాయో లేదో తెలుసుకోవచ్చు. స్వీట్ ఆపిల్ అయితే మంచి వాసన వస్తుంది అంటారు నిపుణులు. వాసన సరిగా రాకపోతే వాటిని తీసుకోకూడదు. అయితే, కొన్ని సందర్భాల్లో యాపిల్ వాసన చూసి రుచిని గెస్ చేయడం కూడా కష్టం కావచ్చు. ఓ పండు బాగుందా లేదా అనేది వాటిని చూసి తీసుకోవడంలో కొందరు ఎక్స్ పర్ట్ లు ఉంటారు. వాటిని తాకినప్పుడు గీతలు, చారలు కనిపిస్తుంటాయి. అదే విధంగా కనిపించని మచ్చలు కూడా వాటిని తాకినప్పుడు తెలుస్తుంటాయి. కాబట్టి అలాంటి వాటిని కొనొద్దు.

## వేడి పాలు తాగుతున్నారా?



పాలు అంటే ఇష్టపడని వారు ఎవరు ఉంటారు. చాలా మంది ఉదయం లేవగానే పాలు తాగుతుంటారు. ఇందులో చాలా పోషకాలు ఉంటాయి కూడా. పాలు తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా పాలు తాగడం వల్ల ఎముకలకు బలం అంటారు నిపుణులు. ఇందులో ఉండే కాల్షియమే దీనికి ప్రధాన కారణం. అయితే వేసవిలో పాలు తాగితే వేడి అంటారు కొందరు. అందుకే వేసవి లో పాలు తాగడమే మానేస్తుంటారు. ఇంతకీ ఎండాకాలంలో పాలు తాగవచ్చా లేదా? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. పాల వల్ల అసిడిటీ కలుగుతుందట. అందుకే ఖాళీ కడుపున పాలు తాగవద్దు అంటారు నిపుణులు. ఖాళీ కడుపుతో పాలు తాగాలి అనుకుంటే ఖచ్చితంగా దానితో ఏదైనా నట్స్ తినండి. దీని వల్ల మీ కండరాలను బలంగా మారుతాయి. ఇక వేసవిలో, చల్లని పాలు తాగడం అలవాటు చేసుకోండి. ఎందుకంటే వేడి పాలు తాగడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. అందుకే వేసవిలో వేడి పాలకు బదులుగా చల్లని పాలు అలవాటు చేసుకోవాలి. దీని వల్ల శరీరం చల్లగా ఉంటుంది. ఇక చలికాలంలో గోరువెచ్చని పాలు తాగవచ్చు. ఇక చాలా మంది వ్యాయామం, వర్కౌట్లు చేసిన తర్వాత లేదంటే ముందు పాలు తాగుతుంటారు. ఇలా చేయవద్దు అంటున్నారు నిపుణులు. అలా కాకుండా వ్యాయామం పూర్తైన అరగంట తర్వాత మాత్రమే పాలు తాగాలట. దీంతో శరీరానికి పోషకాలు అందుతాయి. జలుబు లేదా ఫ్లూ వంటి సమస్యలు ఉంటే చల్లని పాలు తాగకుండా గోరువెచ్చని, వేడి పాలు తాగాలి. దీంతో మీరు గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందుతారు. కొందరికి పడుకునే ముందు పాలు తాగే అలవాటు ఉంటుంది. అయితే చలికాలంలో మాత్రం గోరువెచ్చిన పాలనే తాగాలి. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో సహాయం చేస్తుంది. చలి నుండి రక్షిస్తుంది. వేడి పాలు జీర్ణ సమస్యలు, కడుపు నొప్పి, గ్యాస్ నుంచి దూరంగా ఉంచుతాయి. నిద్రలేమి ఉంటే, రాత్రిపూట గోరువెచ్చని పాలు తీసుకోవడం వల్ల నిద్ర వస్తుందట. పాలలో ఉండే అమినో యాసిడ్లు సెరోటోనిన్ , మెలటోనిన్‌లను నియంత్రించి నిద్ర పోయేలా చేస్తాయి పాలు.

# డార్లింగ్ ఫ్యాన్స్‌కు క్రిస్మస్ ట్రీట్

## ‘ది రాజా సాబ్’ నుంచి మ్యూజికల్ సర్ప్రైజ్




**హైదరాబాద్ డిసెంబర్ 25:** 2025 :నియంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం ‘ది రాజా సాబ్’పై అంచనాలు రోజురోజుకీ మరింత పెరుగుతున్నాయి. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ ఎంటర్టైనర్ నుంచి క్రిస్మస్ సందర్భంగా అభిమానులకు ప్రత్యేక కానుక అందింది. చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ పండుగను పురస్కరించుకుని సినిమా నుంచి ఓ మ్యూజికల్ సర్ప్రైజ్‌ను విడుదల చేసి డార్లింగ్ ఫ్యాన్స్‌ను ఖుషీ చేసింది.ని‘రాజే యువరాజేడ’ అంటూ సాగే ఈ పాట ప్రోమో విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా ప్రభాస్ వింటేజ్ లుక్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. స్టైలిష్ అటిట్యూడ్, క్లాసిక్ స్వాగ్‌తో కనిపించిన ప్రభాస్ లుక్‌పై నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలా కాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి లైట్‌హార్టెడ్, చార్మింగ్ అవతారంలో చూడటం ఫ్యాన్స్‌కు నిజమైన క్రిస్మస్ ట్రీట్‌గా మారింది.నిఈ పాటకు సంగీత దర్శకుడు థమన్ అందించిన బాణీలు మరో హైలైట్‌గా నిలుస్తున్నాయి. ప్రోమోలో వినిపించిన సంగీతం మ్యాజికల్‌గా ఉందని, సినిమా మ్యూజిక్ ఆల్బమ్‌పై భారీ అంచనాలు పెంచిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. హారర్ కామెడీ జానర్‌కు తగ్గట్టుగా, ఫన్‌తో పాటు మాస్ ఫీల్ కలగలిపిన ట్యూన్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.నిఈ చిత్రంలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ ముగ్గురు కథానాయికలుగా నటిస్తున్నారు. గ్లామర్‌తో పాటు కథకు అవసరమైన కీలక పాత్రల్లో వీరు కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్‌లు సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పుడు ఈ మ్యూజికల్ సర్ప్రైజ్ ఆ క్రేజ్‌ను మరింత పెంచింది.ని‘ది రాజా సాబ్’ చిత్రాన్ని జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని చిత్రబృందం నిర్ణయించింది. సంక్రాంతి సీజన్‌లో థియేటర్లలో నవ్వులు, హారర్, ఎంటర్టైన్మెంట్‌ను ఒకేసారి అందించబోతోందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రభాస్ కొత్త అవతారం, మారుతి టేకింగ్, థమన్ సంగీతం కలిసిన ఈ సినిమా డార్లింగ్ ఫ్యాన్స్‌తో పాటు సాధారణ ప్రేక్షకులను కూడా ఎంతవరకు అలరిస్తుందో చూడాలి.

# ‘ఈషా’ మూవీ రివ్యూ



**హైదరాబాద్** నేటి తరం ప్రేక్షకులకు హారర్ థ్రిల్లర్ సినిమాలంటే ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. ఇటీవల ‘మసూద’ లాంటి హారర్ థ్రిల్లర్ ప్రేక్షకులను బాగా భయపెట్టిన తర్వాత, అదే స్థాయిలో మరో సినిమా వచ్చిందా అనే ఆసక్తితో థియేటర్లకు వెళ్లినవారికి తాజాగా విడుదలైన ‘ఈషా’ ఆసక్తికర అనుభూతిని అందిస్తోంది. ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సమర్పణలో శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో త్రిగుణ్, అఖిల్ రాజ్, హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలు పోషించగా, సిరి హనుమంతు, పృథ్వీరాజ్, మైమ్ మధు కీలక పాత్రల్లో కనిపించారు. సైన్స్‌కు, మూఢనమ్మకాలకు మధ్య జరిగే సంఘర్షణను హారర్ నేపథ్యంతో చెప్పే ప్రయత్నమే ‘ఈషా’.నికథ విషయానికి వస్తే కల్యాణ్, వినయ్, నయన, అపర్ణ అనే నలుగురు ప్రాణ స్నేహితులు దెయ్యాలు, ఆత్మలు లేవని గట్టిగా నమ్మే హేతువాదులు. అమాయక ప్రజలను భయపెట్టి మోసం చేసే నకిలీ బాబాల బండారం బయటపెట్టడమే వీరి పని. ఈ క్రమంలో ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల్లో అద్భుత శక్తులు ఉన్నాయని పేరున్న ఆది దేవ్ అనే బాబాను ఎదుర్కొంటారు. ఆ బాబా ఆత్మల ఉనికిని నిరూపిస్తానని సవాలు విసురుతాడు. ఆ సవాలును స్వీకరించిన ఈ నలుగురు మూడు రోజుల పాటు ఒక పాడుబడిన బంగ్లాలో నివసించేందుకు వెళ్తారు. అక్కడ వారికి ఎదురైన భయానక అనుభవాలు ఏమిటి, పుణ్యవతి అనే ఆత్మకు గిరిజనుడైన వ్యక్తికి ఉన్న సంబంధం ఏమిటి, చివరకు ఈ నలుగురు ఆత్మల ఉనికిని అంగీకరించారా లేదా అన్నదే కథగా సాగుతుంది.నిదర్శకుడు శ్రీనివాస్ మన్నె కొత్త కాన్సెప్ట్ కాకపోయినా, దాన్ని చెప్పిన విధానం ఆసక్తికరంగా ఉంది. సినిమా మొదటి భాగం పాత్రల పరిచయం, బాబా సవాల్‌తో కొంత నెమ్మదిగా సాగినా, ఇంటర్వెల్ ముందు వచ్చే కొన్ని మలుపులు ప్రేక్షకులను కథలోకి లాగుతాయి. బంగ్లాలోకి అడుగుపెట్టిన తర్వాత వచ్చే హారర్ సన్నివేశాలు నిజంగానే వెన్నులో వణుకు పుట్టిస్తాయి. రెండో భాగంలో కథ మరింత బలంగా మారుతుంది. మనిషి చనిపోయిన తర్వాత ఆత్మగా ఎందుకు మిగులుతాడు అనే ప్రశ్నను సైన్స్, భావోద్వేగాల మేళవింపుతో క్లైమాక్స్‌లో చెప్పిన తీరు ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా చివర్లో సీక్వెల్‌కు ఇచ్చిన లీడ్ ఆసక్తిని రేకెత్తిస్తుంది.నినటనల విషయానికి వస్తే త్రిగుణ్, హెబ్బా పటేల్ తమ అనుభవంతో పాత్రలకు న్యాయం చేశారు. సీరియస్ సన్నివేశాల్లో వారి నటన నమ్మకం కలిగిస్తుంది. ఈ సినిమాలో అసలైన హైలైట్ మైమ్ మధు. గిరిజన పాత్రలో ఆయన లుక్, హావభావాలు ప్రేక్షకులను భయపెట్టేలా ఉంటాయి. పృథ్వీరాజ్ బాబా పాత్రలో గంభీరంగా కనిపించినా, ఆ పాత్ర నేపథ్యాన్ని ఇంకాస్త లోతుగా చూపించి ఉంటే బాగుండేదనిపిస్తుంది. అఖిల్ రాజ్, సిరి హనుమంతు తమ పాత్రల పరిధిలో చక్కగా నటించారు.నిసాంకేతికంగా చూస్తే ఆర్ ఆర్ ధ్రువన్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. హారర్ సన్నివేశాల్లో వచ్చే సౌండ్ ఎఫెక్ట్స్ థియేటర్‌లో భయాన్ని పెంచుతాయి. కెమెరా పనితనం పాడుబడిన బంగ్లాలోని చీకటి వాతావరణాన్ని సమర్థంగా చూపించింది. నిర్మాణ విలువలు కూడా సినిమాకు ప్లస్ అయ్యాయి.నిమొత్తంగా చెప్పాలంటే హారర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు ‘ఈషా’ మంచి ఎంపిక. అక్కడక్కడా ఊహించగలిగే సన్నివేశాలు, ప్రథమార్ధంలో కొంత నెమ్మదితనం ఉన్నప్పటికీ, భయపెట్టే క్షణాలు, ఆసక్తికరమైన క్లైమాక్స్ సినిమాను నిలబెట్టాయి. క్రిస్మస్ వీకెండ్‌లో ఫ్రెండ్స్‌తో కలిసి థియేటర్‌లో చూడదగ్గ హారర్ థ్రిల్లర్‌గా ‘ఈషా’ నిలుస్తుంది.

# కోహ్లీ ఆట కోసం

## చెట్లు, కంటైనర్లెక్కిన అభిమానులు




బెంగళూరు డిసెంబర్ 25: 2025 నిస్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్షంగా చూడాలనే తపనతో అభిమానులు ప్రమాదకర రీతిలో చెట్లు, కంటైనర్లపైకి ఎక్కిన సంఘటన విజయ్ హజారే ట్రోఫీలో చోటుచేసుకుంది. బెంగళూరు వేదికగా జరిగిన ఢిల్లీ-ఆంధ్ర మ్యాచ్‌లో కోహ్లీ అద్భుతంగా రాణిస్తూ 131 పరుగులు చేయడంతో మైదానం వెలుపల ఉన్న అభిమానులు ఉత్సాహంతో ఉప్పొంగిపోయారు. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు నాలుగు వికెట్ల తేడాతో ఆంధ్రపై విజయం సాధించింది.భద్రతా కారణాల దృష్ట్యా ఎం. చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లకు కర్ణాటక ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో, మ్యాచ్‌లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానానికి మార్చారు. అయితే అక్కడ గ్రౌండ్ 1 గేట్లను తెరవకుండా మ్యాచ్ నిర్వహించడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ప్రత్యక్ష ప్రసారం కూడా లేకపోవడంతో, కోహ్లీ ఆటను చూడాలనే ఆరాటంతో పలువురు అభిమానులు మైదానం చుట్టుపక్కల ఉన్న చెట్లపైకి ఎక్కి మ్యాచ్‌ను వీక్షించారు.కొంతమంది అభిమానులు అక్కడ నిలిపి ఉంచిన కంటైనర్లపైకి ఎక్కి కోహ్లీ బ్యాటింగ్‌ను తిలకించారు. ఒక అభిమాని అయితే చెట్టు పై నుంచి మ్యాచ్‌ను వీడియోగా చిత్రీకరించడం కనిపించింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు తమ అభిమాన ఆటగాడి ఆటను కనీసం ఒక్కసారి అయినా చూడాలనే ఉత్సాహంతో ప్రమాదాలను సైతం లెక్కచేయకుండా ఇలా ప్రవర్తించారు. ఈ ఘటన మరోసారి విరాట్ కోహ్లీకి ఉన్న అపారమైన అభిమానాన్ని స్పష్టంగా చూపించింది.

# వైభవ్ ప్రతిభకు శశి థరూర్ జేజేలు..

### – సచిన్‌తో పోల్చుతూ సంచలన వ్యాఖ్యలు...

హైదరాబాద్ డిసెంబర్ 25, 2025 : భారత క్రికెట్‌లో కొత్త సంచలనం సృష్టిస్తున్న 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. విజయ్ హజారే ట్రోఫీలో అరుణాచల్ ప్రదేశ్‌పై కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి రికార్డుల మోత మోగించిన ఈ కుర్రాడిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపీ, క్రికెట్ అభిమానిగా పేరొందిన శశి థరూర్ కూడా వైభవ్ ఆటతీరుకు ఫిదా అయ్యారు.నివైభవ్ చూపిన ప్రతిభను గతంతో పోలుస్తూ శశి థరూర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 14 ఏళ్ల వయసులో ఇంత అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించిన మరో ఆటగాడు సచిన్ టెండూల్కర్ మాత్రమేనని గుర్తు చేసిన ఆయన, ఆ తర్వాత సచిన్ భారత క్రికెట్‌ను ఏ స్థాయికి తీసుకెళ్లాడో దేశమంతా చూశిందని వ్యాఖ్యానించారు. అలాంటి ప్రతిభ మళ్లీ ఇప్పుడు వైభవ్ రూపంలో కనిపిస్తోందని, ఇలాంటి ఆటగాడిని ఇంకా ఎంతకాలం ఎదురు చూడాలంటూ ప్రశ్నించారు. అవకాశం దొరికిన వెంటనే వైభవ్‌ను భారత జట్టులోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.అయితే శశి థరూర్ ఆకాంక్ష ఉన్నప్పటికీ, ప్రస్తుతం వైభవ్‌కు టీమిండియాలో చోటు దక్కడం సాంకేతికంగా సాధ్యం కాదని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ క్రికెట్ ఆడాలంటే కనీసం 15 ఏళ్లు నిండివుండాలన్న నిబంధనను ఐసీసీ 2020లో అమల్లోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం వైభవ్ వయసు 14 ఏళ్లు మాత్రమే. ఆయన 2026 మార్చి 27 నాటికి 15 ఏళ్లు పూర్తి చేసుకోనున్నారు. ఆ తర్వాతే అతడిని సీనియర్ భారత జట్టుకు ఎంపిక చేసే అవకాశం ఉంటుంది.వయసు చిన్నదైనా, అనుభవజ్ఞుల స్థాయిలో ధైర్యంగా బ్యాటింగ్ చేస్తూ భారీ ఇన్నింగ్స్‌లు ఆడుతున్న వైభవ్ సూర్యవంశీ, భారత క్రికెట్ భవిష్యత్తుకు గొప్ప ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు. 15 ఏళ్లు నిండిన తర్వాత ఈ కుర్రాడి ఆట అంతర్జాతీయ వేదికపై ఎలా ఉంటుందన్న ఉత్కంఠ ఇప్పుడు అభిమానుల్లో రోజురోజుకు పెరుగుతోంది.



Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com